క్లుప్తంగా

షాద్‌నగర్ ఆర్డీఓగా వెంకటమాధవ రావు

షాద్‌నగర్: షాద్‌నగర్ ఆర్డీఓగా డి.వెంకటమాధవ రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ పనిచేసిన రాజేశ్వరిని కొమురంభీం ఆసిఫాబాద్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా మే మాసంలో బదిలీ చేశారు. అప్పటి నుంచి ఇక్కడ కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్ ఇన్‌చార్జిగా పనిచేశారు. ప్రస్తుతం పెద్దపల్లి ఆర్డీఓ వెంకటమాధవ రావు బదిలీపై షాద్‌నగర్‌కు రానున్నారు.

షాబాద్ ఎస్‌హెచ్‌ఓ బాధ్యతల స్వీకరణ


యాదయ్యగౌడ్

షాబాద్: షాబాద్ ఎస్‌హెచ్‌ఓగా సీఐ యాదయ్యగౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న గురువయ్యగౌడ్ సీపీఓ ఆఫీస్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ యాదయ్యగౌడ్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

సర్వేయర్‌ను నియమించాలని వినతి

కేశంపేట: తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్‌కుమార్ తహసీల్దార్ అజీంఅలీకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ.. భూములు సర్వేచేసేందుకు సర్వేయర్ లేకపోవడంతో రైతులకు భూతగాదాలు తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వెంకటరాంరెడ్డి, మహేశ్, సీతారాం, సంతోశ్‌కుమార్ తదితరులున్నారు.

పిడుగు పాటుకు పాడిఆవు మృతి


ఆవు కళేబరం వద్ద బాధిత రైతు

షాబాద్: పిడుగుపాటుకు పాడి ఆవు మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని లక్ష్మారావుగూడలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన బంటు కిష్టయ్య పాడిఆవు తన వ్యవసాయం పొలం వద్ద కట్టేశాడు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగుపడడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.80వేల వరకు ఉంటుందని ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు విలపించాడు.

గ్రామాభివృద్ధికి కృషి

పెద్దవేడు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

షాబాద్: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పెద్దవేడు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన పెద్దవేడు తండాలో రూ.5లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు నవీన్‌గౌడ్, జనార్దన్‌గౌడ్, కాషన్ నాయక్, లావణ్య, నారాయణ, నాయకులు శేఖర్, యాదయ్య, నర్సింహులుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

రూ.10వేలు అందజేసిన నేతలు

కేశంపేట: మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన దిద్దెల చెన్నమ్మ సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం స్త్రీ,శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాలారెడ్డి రూ.5వేలు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణగౌడ్ రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దిద్దెల లక్ష్మయ్య, రామచంద్రయ్య, శ్రీను, ఆనంద్, లక్ష్మయ్య, అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు

సర్పంచ్ వసుందరమ్మ

కొత్తూరు: గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అందిస్తున్న సహకారం మరువలేనిదని పెంజర్ల సర్పంచ్ మామిడి వసుందరమ్మ అన్నారు. సోమవారం ఆమె గ్రామ శివారులో అనంత పద్మనాభస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆలయానికి వెళ్లే రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే రూ.30లక్షల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు అనితారెడ్డి, రమేశ్, జైపాల్, పద్మారెడ్డి, బాలరాజు, సుధాకర్, భీమయ్య, ఎల్లయ్య, ఇంద్రసేనా, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞానాన్ని తొలగించే వారే గురువు

- సమాజంలో వారిది ప్రత్యేక స్థానం
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: అజ్ఞానమనే చీకటిని తొలగించే వారే గురువులు అని.. వారిది సమాజంలో ప్రత్యేక స్థానమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం ఆయన సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ నిర్వాహకులు డాక్టర్ విజయ్‌కుమార్, కమ్మదనం సుధాకర్, డాక్టర్ మల్లప్ప ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తల్లి దండ్రుల తర్వాతి స్థానం గురువులదే అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, కౌన్సిలర్ లతాశ్రీ, నాయకులు శ్రీశైలం గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.


షాద్‌నగర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్


శంకర్‌పల్లి: వాల్మీకి ఫౌండేషన్ అందజేసిన బ్యాగులతో విద్యార్థులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

శంకర్‌పల్లి: విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రొద్దటూరు జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం జంగయ్య అన్నారు. గురుపూర్ణిమ సందర్భంగా వాల్మీకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొండకల్ జెడ్పీహెచ్‌ఎస్, పిల్లిగుండ్ల ప్రాథమిక, కొండకల్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలమణి, రాజశేఖర్, ఉపాధ్యాయులు అశోక్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ప్రగతి రిసార్ట్స్ సీఎండీ జీబీకే రావు అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని ప్రొద్దుటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్‌లోని ప్రగతి సుధామలో ఉత్కృష్ట సోమయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యజ్ఞ, యాగాలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రగతి రిసార్ట్స్ డైరెక్టర్ రామకృష్ణ, వేద పండితులు పాల్గొన్నారు.

మార్మోగిన సాయి నామస్మరణం

చేవెళ్ల: మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలు సాయి నామ స్మరణం, సంకీర్తనలతో మార్మోగాయి. మధ్యాహ్నం హారతిలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా వేడుకలు

మొయినాబాద్ రూరల్: మండల పరిధిలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముదిగొండ రవియాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీహరియాదవ్, మాజీ ఎంపీపీ అనిత బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా మంగళహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు, పూజారులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.


శంకర్‌పల్లి: ప్రగతి రిసార్ట్స్‌లో సోమయాగం చేస్తున్న పండితులు


చేవెళ్ల: సాయిబాబా మధ్యాహ్న హారతికి హాజరైన భక్తజనం


మొయినాబాద్ రూరల్: హిమాయత్‌నగర్ బాబా ఆలయంలో..

అర్హులంతా ఓటు హక్కు నమోదు చేసుకోండి

తహసీల్దార్ రహ్మాన్‌ఖాన్

నందిగామ: అర్హులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రహ్మాన్‌ఖాన్ సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా న మోదు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌ఓలు వివరాలు సేకరిస్తున్నారన్నారు.

ఐఐటీ పేరిట అధిక ఫీజులు

ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్

షాబాద్: ప్రైవేటు పాఠశాలల్లో ఐఐటీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ క్లెం సూర్యప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హోలీస్పిరిట్ పాఠశాలలో ఏబీవీపీ నాయకులు చేపట్టిన తనిఖీల్లో యాజమాన్యం అమ్ముతున్న పుస్తకాలను గుర్తించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ.. పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. పాఠశాలలో అమ్ముతున్న పుస్తకాలను సీజ్ చేయాలని ఎంఈఓకు ఫోన్ చేసి కోరారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కొనుగోలు చేసిన వారికి తిరిగి డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఇన్‌చార్జి శ్రీకాంత్, వేణు, ప్రేమ్‌కుమార్, మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు చీరల పంపిణీ

షాబాద్: నిరుపేదలకు శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం చీరలు పంపిణీ చేశారు. సోమవారం మాచన్‌పల్లి, హైతాబాద్‌లో చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కాలేశ్వరరెడ్డి, కోటి, యజ్ఞేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నెలకు రెండుసార్లు 'మనోప్రగతి'

- మనోప్రగతి క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి
- ఏపీఎం భగవంతు

కేశంపేట: మానసిక దివ్యాంగులు మనో ప్రగతి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం భగవంతు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రంలో మనోప్రగతి క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లా డుతూ.. నెలకు రెండు సార్లు మనోప్రగతి క్యాంపునకు తీసుకురావాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. వారికి జిల్లా నుంచి ప్రత్యేక అధికారులు వచ్చి సూచనలు సలహాలు ఇస్తారని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను అర్హులైన దివ్యాంగులకు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ స్పెషల్ ఎడ్యుకేటర్ కవిత, మనోప్రగతి క్యాంపు నిర్వహకుడు నర్సింహ, వసంత, దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


దివ్యాంగుడికి సూచనలు ఇస్తున్న స్పెషల్ ఎడ్యుకేటర్ కవిత

పది లక్షల ప్రమాద బీమా కల్పించండి

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య

కేశంపేట: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్‌లు, డ్రైవర్లకు సరైన వేతనం చెల్లించి పది లక్షల ప్రమాదబీమా కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య అన్నారు. సోమవారం ఆయన ఎంపీడీఓకు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఈ నెల 6 నుంచి చేపట్టే సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె విరమించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పారేశ, రామస్వామి, పద్మమ్మ, జంగయ్య, పెంటమ్మ, రవి, రాంచంద్రయ్య, యాదయ్య పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

కొత్తూరు: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ నాయకుడు నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి.. జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. పదిలక్షల ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సాయిలు, భారతమ్మ, జంగమ్మ, భిక్షపతి, దేవయ్య, మైసమ్మ, చంద్రమ్మ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చేవెళ్ల: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 6 నుంచి పంచాయతీ కార్మికులు సమ్మె చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ చెప్పారు. ఈ మేరకు ఆయన పంచాయతీ కార్మికులతో చేవెళ్ల ఎంపీడీఓ రాజ్‌కుమార్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్, పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిమాండ్‌లను నెరవేర్చాలని కోరారు. అప్పటి వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు నర్సింలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


కేశంపేట: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న పంచాయతీ కార్మికులు


చేవెళ్ల: ఎంపీడీఓకు సమ్మె నోటీస్ అందజేస్తున్న దేవేందర్, కార్మికులు

రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్

కేశంపేట: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీనే అధికారంలోకి వస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు పసుల నర్సింహయాదవ్ అన్నారు. మేరా బూత్ మేరా మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా తొమ్మిదిరేకుల, పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి, లింగంధన, నిర్దవెల్లి, బోధునంపల్లి, దత్తాయపల్లి, ఇప్పలపల్లి, దేవునిగుడితండా, కాకునూర్ గ్రామాల్లో బీజేపీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు తమిళనాడు రాష్ట్రం తిరుచ్చి జిల్లా నుంచి వచ్చిన రాజేంద్రన్ మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల మోదీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మోటే శ్రీను, రఘురాంగౌడ్, ఉదయ్, నరేందర్‌రెడ్డి, మల్లేశ్, మణికంఠ, ఐలయ్య, కుమార్, రాజు నాయక్, తిరుపతి, నరేందర్, అనిల్, స్వామి, గోపాల్, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజలను ఆకర్షిస్తున్న బీజేపీ పాలన

షాబాద్: బీజేపీ పాలన రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తోందని పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు వర్రి తులసీరాం విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోనలి రేగడిదోస్వాడ, సంకెపల్లిగూడ, గోపిగడ్డ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తుంటే ప్రజల్లో మంచి ఆదరణ వస్తోందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనను అంతమొందించాలంటే బీజేపీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మండల తాత్కాలిక విస్తారక్ శబరి గిరీషన్, బీజేవైఎం స్వచ్ఛభారత్ సంఘ్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు రవీందర్‌గౌడ్, సురేశ్‌గౌడ్, ప్రశాంత్, విజయ్, విజయ్, శివ, రాజు, సతీశ్ తదితరులున్నారు.

పోలింగ్ బూత్‌లలో వసతులు తప్పనిసరి

చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవ్

శంకర్‌పల్లి: పోలింగ్‌బూత్‌లలో కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శంకర్‌పల్లి, నవాబ్‌పేట్ మండలాల బూత్ స్థాయి అధికారులతో సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫాం 6, 7, 8లకు జతచేయాల్సిన పత్రాలు తప్పక స్వీకరించాలని సూచించారు. ఎవరైనా మరణిస్తే ధృవీకరణ పత్రం తీసుకుని ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లి విద్యుత్, తాగునీటి వసతి, ఇంటర్నెట్ సౌకర్యం, దివ్యాంగులకు ర్యాంప్ సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నయీముద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, ఎంపీడీఓ వెంకయ్యగౌడ్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వేణుమాధవ్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ సిద్ధేశ్వర్


విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న సిద్ధేశ్వర్

మొయినాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థలు, యువకులు కృషి చేద్దామని రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, పీసీసీ మెంబర్ సిద్ధేశ్వర్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని ఎన్కేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఇంగ్లిష్‌లో ప్రావీణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ, ఉపాధ్యాయులు, నాయకులు మల్లేశ్‌గౌడ్, చంద్రారెడ్డి, చంగలి వెంకట్‌రెడ్డి, కుమార్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువకుల మృతి బాధాకరం

పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందడం బాధాకరమని టీపీసీసీ ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహాల్ ఎలికట్టకు చెందిన జంగంరాజు, తోకల మధు మృతి చెందారు. విషయం తెలుసుకున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బంగారు భవిష్యత్ ఉన్న యువకులను రోడ్డు ప్రమాదంలో మృత్యువు కబళించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు శివ, నర్సింహ, ఎండి.ఆజం, శ్రీను, సురేశ్, నరేశ్, రాజు, రవీందర్, పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

తహసీల్దార్ అశోక్‌కుమార్

మొయినాబాద్: పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం టీఎస్ఎస్‌ఓ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని.. సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, కార్యదర్శి అనిల్‌యాదవ్, నాయకులు గణేశ్, శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


చిలుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో మొక్క నాటుతున్న తహసీల్దార్ అశోక్‌కుమార్

మరోసారి బీఆర్‌ఎస్‌దే అధికారం

జెడ్పీటీసీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న అవినాశ్‌రెడ్డి

షాబాద్: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో బీఆర్‌ఎస్ మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద సోలీపేట్, చిన్న సోలీపేట్ గ్రామాల్లో పల్లె పల్లెకు పట్నం అవినాశ్‌రెడ్డి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అవినాశ్‌రెడ్డితో కలిసి దేవాలయం, మసీదు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. రాజేంద్రనగర్ డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు బేధాభిప్రాయాలున్నా కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమ్యకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు లత, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, పొన్న నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్‌రెడ్డి, జడల రాజేందర్‌గౌడ్, శ్రీరాంరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, సర్పంచ్‌లు మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కావలి గోపాల్, శంకర్, రాంచంద్రారెడ్డి, మహిపాల్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, ఫిరోజ్ పాల్గొన్నారు.

కార్మికుల శ్రమకు తగిన వేతనం ఇవ్వాలి

పరిశ్రమ ఎదుట బాలాజీ హ్యాచరీస్ కార్మికుల ఆందోళన

షాద్‌నగర్: శ్రమకు తగిన వేతనం ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బాలాజీ హ్యాచరీస్ కార్మికులు ఆందోళన బాట పట్టారు. ఈ మేరకు సోమవారం వారు పరిశ్రమ ఎదుట ధర్నా చేపట్టారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల శివారులో బాలజీ హ్యాచరీస్ యాజమాన్యం ఇంక్రిమెంట్ వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని కార్మికులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఐదేళ్లకు ఒకసారి గ్రేడ్ మార్చాలని, సర్వీస్ బెనిఫిట్స్, అలవెన్స్, డబుల్ ఓటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పగలు రాత్రి తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్నా పరిశ్రమ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిమాండ్‌లను నెరవేర్చే వరకు పోరాటాన్ని ఆపేది లేదన్నారు. ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

పార్టీని బలోపేతం చేయండి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మొగిలిగిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజు, అధ్యక్షుడిగా విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రావూఫ్, వెంకటయ్య, వెంకటేశ్, అమరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎంఏ.హాజీ, సహాయ కార్యదర్శులుగా జగన్, ఎస్‌డి.ఖలీల్, కోశాధికారిగా ఎండి.మాలిక్, సహాయ కోశాధికారులుగా రవి, శేఖర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.